## ఫతేపూర్ శివారులో రోడ్డు ప్రమాదం
### ఒకరు మృతి.. డ్రైవర్ రిమాండ్

**శంకర్ పల్లి, రాజముద్ర న్యూస్:** ఫతేపూర్ గ్రామ శివారులో ఆదివారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి కారు డ్రైవర్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు శంకర్‌పల్లి సీఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.వికారాబాద్ జిల్లా నవపేట్ మండలం మాదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బూర్జుకింది నర్సింలు (45) అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడు. ఆదివారం రాత్రి డ్యూటీ ముగించుకుని తన బంధువుల ఇంటికి టంగుటూరి వెళ్లేందుకు స్వంత ద్విచక్ర వాహనంపై బయలుదేరాడు. రాత్రి సుమారు 11.30 గంటల సమయంలో ఫతేపూర్ గ్రామ శివారుకు చేరుకోగానే ఎదురుగా వచ్చిన టాటా హారియర్ కారు అతివేగంగా ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో నర్సింలుకు తలకు సహా శరీరంలోని పలు భాగాలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. దర్యాప్తులో భాగంగా టాటా హారియర్ కారును మహాలింగాపురం గ్రామానికి చెందిన మాచన్న లక్ష్మారెడ్డి (43) నడిపినట్లు గుర్తించారు. ఆదివారం రాత్రి స్నేహితులతో కలిసి క్రికెట్ మ్యాచ్ చూస్తూ మద్యం సేవించిన అనంతరం అదే మత్తులో శంకర్‌పల్లి నుంచి మహాలింగాపురం వెళ్తూ ఫతేపూర్ వద్ద ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని గమనించకుండా అతివేగంగా, నిర్లక్ష్యంగా కారు నడపడంతో ప్రమాదం జరిగినట్లు సీఐ తెలిపారు. ఈ ఘటనకు బాధ్యుడైన లక్ష్మారెడ్డిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.మృతుడు నర్సింలుకు ముగ్గురు పిల్లలు ఉన్నారు.మద్యం మత్తులో వాహనాలు నడిపి జరిగే రోడ్డు ప్రమాదాలను తీవ్ర నేరాలుగా పరిగణిస్తామని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. మద్యం సేవించి ప్రమాదాలకు కారణమయ్యే డ్రైవర్లను ఉపేక్షించబోమని, చట్టప్రకారం రిమాండ్‌కు తరలిస్తామని స్పష్టం చేశారు.

## జర్నలిస్టుపై దాడి చేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు




**షాబాద్, రాజముద్ర న్యూస్:** మైనింగ్ అక్రమాలను ప్రశ్నించిన జర్నలిస్టుపై దాడి చేసిన ముగ్గురు నిందితులపై షా బాద్ పోలీస్ స్టేషన్ లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదయ్యింది. గత నెల 25న చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలంలోని మిద్దంగూడెం గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 1589 ప్రభుత్వ భూమిలో మిద్దెంగూడెం గ్రామ మాజీ సర్పంచ్ భర్త సుదర్శన్ అక్రమ మైనింగ్ పాల్పడు తున్నాడు. నేటిధాత్రి రిపోర్టర్ శేఖర్, మరో రిపోర్టర్ కలిసి అక్రమాలను చిత్రీకరించి తిరిగి వస్తుండగా సుదర్శన్ ఆయన అనుచరులు అయిన షాబాద్ మండల ఆంధ్రప్రభ రిపోర్టర్ పొని మోనీ రమేష్, మోంటెస్సోరీ స్కూల్ ఇంచార్జ్ కావలి మహేష్ కుమారులు ఆస్పల్లిగూడా గేటు వద్ద ఆపి దళిత జర్నలిస్టు శేఖర్ పై తీవ్ర పదజాలంతో దూషించి దాడిచేశారు. మాదిగ సామాజికవర్గానికి చెందిన శేఖర్ పై దాడిచేసిన ముగ్గురు వ్యక్తులపై షాబాద్ సీఐ కాంత్ రెడ్డి, చేవెళ్ల ఏసీపీ కిషన్ గౌడ్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై దర్యాప్తు చేసి నిందితులను రిమాండ్ కు పంపిస్తామని తెలిపారు.

## విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్ వితరణ



**రామారెడ్డి, రాజముద్ర న్యూస్ :** రామారెడ్డి మండలం ఉప్పల్ వాయి గ్రామంలో వెలసిన శ్రీ వనదుర్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు హాల్ టికెట్లు, పరీక్ష ప్యాడ్స్ కు ఆలయ పూజారి ఉమాశంకర్ ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ , ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష హాల్ టికెట్లు, ప్యాడ్స్ అందజేశారు. విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు మంచిగా రాసి తమ తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకు రావాలని ఈ సందర్భంగా తెలిపారు.

## స్వేరోస్ భీమ్ దీక్షను విజయవంతం చేయండి



**ఖమ్మం, రాజముద్ర న్యూస్:** స్వేరోస్ భీమ్ దీక్షను విజయవంతం చేయాలని పాలేరు నియోజకవర్గం స్వేరోస్ అధ్యక్షులు కొండ్రు రామచంద్రు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్షరం , ఆర్థికం,ఆరోగ్యం ఉద్దేశ్యంతో పుస్తక పఠనం శారీరకంగా, మానసికంగా తమను తాము ఉద్ధరించుకోవడంతో పాటుగా సమాజాన్ని చైతన్యం చేయడానికి భీమ్ దీక్షను చేపట్టినట్లు తెలిపారు.ఈ నెల 15 న మహబూబాబాద్ జిల్లా దంతాల పల్లిలో ప్రారంభించి,ఏప్రిల్ 14 వరకు నిర్వహించే దీక్షలో ప్రతీ ఒక్కరూ సమాజ నిర్మాణం కోసం భాగస్వాములు కావాలన్నారు.ఈ కార్యక్రమానికి స్వేరోస్ ఫౌండర్ చైర్మన్, జ్ఞానయోధులు,మాజీ ఐపిఎస్ అధికారి డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని భీమ్ దీక్షను ప్రారంభించనున్నారని వెల్లడించారు.పాలేరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రామచంద్రు కోరారు

## ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయెల్ దురాక్రమణ దాడిని ఖండించండి

- ఇజ్రాయెల్, అమెరికాతో భారత్ దౌత్య, వాణిజ్య సంబంధాలు రద్దు చేసుకోవాలి.
- సీపీఐ(ఎంఎల్)మాస్ లైన్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు

**ఖమ్మం, రాజముద్ర న్యూస్:**




ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దురాక్రమణ దాడులను ఖండిస్తూ, ఆ దేశాలతో భారత్ దౌత్య, వాణిజ్య సంబంధాలను రద్దు చేయాలని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు డిమాండ్ చేశారు. విప్లవోద్యమ నేత రాయల సుభాష్ చంద్రబోస్ 10వ వర్ధంతి, రాయల నాగేశ్వర రావు 3వ వర్ధంతి సందర్భంగా పిండిప్రోలు గ్రామంలో వెంకటస్వామి అధ్యక్షతన నిర్వహించిన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పశ్చిమ ఆసియాలో ఆయిల్ వనరులపై ఆధిపత్యం కోసం అమెరికా, ఇజ్రాయెల్ ఇరాన్‌పై దాడులకు దిగడం అన్యాయమని ఆయన విమర్శించారు. ప్రపంచ వనరులపై ఆధిపత్యం సాధించాలనే ధోరణిలోనే ఈ చర్యలు జరుగుతున్నాయని అన్నారు.భారత్ వంటి అలీన, ప్రజాస్వామిక దేశం నరహంతక చర్యలకు పాల్పడుతున్న దేశాలతో సంబంధాలు కొనసాగించడం దేశ ప్రజలకు అవమానమని రంగారావు అన్నారు. వెంటనే యుద్ధాన్ని నిలిపివేయాలని, అంతర్జాతీయ సంస్థలు జోక్యం చేసుకోవాలని, అలాగే మోడీ ప్రభుత్వం అమెరికా, ఇజ్రాయెల్‌లతో కుదుర్చుకున్న ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) ప్రజాపంథా విధానాలను నమ్మి ప్రజలతో సన్నిహితంగా పని చేసిన నాయకుడని రంగారావు పేర్కొన్నారు. దాదాపు 26 సంవత్సరాలపాటు రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసి విప్లవోద్యమానికి సేవలందించారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో రాయ ల సుభో చంద్రబోస్ ట్రస్ట్ చైర్మన్ గుర్రం అచ్చయ్య. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పాలేరు డివిజన్ కార్యదర్శి బండెల వెంకయ్య. కమ్మ కోమటి నాగేశ్వర రావు. రాయల సుభాష్ చంద్రబోస్ ఉద్యమ అనుచరుడు దొండేటి రామయ్య. సిపిఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు రేపాకుల శివలింగం (.ఏ.ఐ.పీ.కే.ఎం.ఎస్) ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మిడి హనుమంత రావు. రాయల విమల. శ్రీధర్. మాస్ లైన్ మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు. పుసులూరి పుల్లయ్య. ఎడ్లపల్లి నవీన్. బానోతు శంకర్. (పి .ఓ. డబ్ల్యు.) పాలేరు డివిజన్ కార్యదర్శి గోకినపల్లి సరోజన. గొడుగు విజయ్. రాయల రాజా. మండల వెంకటేశ్వర్లు. నామ వీరభద్రం. మీగడ సత్యం. పరికపల్లి మధు. గోకినపల్లి నరేష్. రామనబోయిన నరసయ్య. వెంకటేశ్వర్లు. వెన్న బోయిన శ్రీనివాసరావు. పసలాది వెంకన్న. రాయల పావెల్. వడ్లమూడి వెంకయ్య. తదితరులు పాల్గొన్నారు

## స్నిగ్ధ భారతి గ్యాస్ ఏజెన్సీపై ఫిర్యాదు

- - డెలివరీకి అదనపు ఛార్జీల వసూళ్లపై కలెక్టర్‌కు వినతి

వికారాబాద్, రాజముద్ర న్యూస్ : వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండల కేంద్రాల్లో ఉన్న స్నిగ్ధ భారతి గ్యాస్ ఏజెన్సీ వినియోగదారుల వద్ద నుండి గ్యాస్ సిలిండర్ డెలివరీ చేస్తున్న సమయంలో అదనపు ఛార్జీలు వసూలు చేస్తున్నారని ఆరోపిస్తూ బాధితులు వికారాబాద్ జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. గ్యాస్ సిలిండర్ సరఫరా సమయంలో ప్రభుత్వం నిర్ణయించిన ధరకు మించి డెలివరీ ఛార్జీలు 30 నుండి 40 రూపాయలు అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారని వినియోగదారులు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఉజ్వల యోజన కింద పేద ప్రజలకు గ్యాస్ కనెక్షన్ ఉచితంగా ఇస్తున్నారని, ఈ విషయంలో దరఖాస్తు చేయడానికి వెళ్తే మా దగ్గర లేదు మాకు ఎలాంటి ఆదేశాలు రాలేవు అని చెప్పడంతో కేంద్రం ప్రభుత్వం మీకు దగ్గరలో ఉన్న గ్యాస్ ఏజెన్సీలో వెళ్ళి దరఖాస్తు చేసుకోండి చెప్తున్నారని అన్నారు. ఉజ్వల గ్యాస్ ఉచితంగా ఇక్కడ సరఫరా లేదని ఏమైనా రాసి ఇవ్వమని అడిగితే మీకెంది ఇచ్చేది అంతగా కావాలంటే మీరు డబ్బులు ఇచ్చి తీసుకోండి అని దురుసుగా మాట్లాడుతున్నారని ఆరోపించారు. ఈ విషయంపై ఈనెల 7వ తేదీన నవాబుపేట్ గ్రామ పరిధిలో గ్రామసభలో ఈ విషయంపై సర్పంచ్ కి దరఖాస్తు ఇవ్వగా గ్రామ సర్పంచ్ వెంటనే సంబంధిత ఏజెన్సీ యజమాని వారికి ఫోన్ చేసి అదనపు చార్జీలు వసూలు చేస్తున్నారని దరఖాస్తు వచ్చింది ఇలా చేయడం కరెక్ట్ కాదు మీరు అదనపు చార్జీలు వసూలు చేయడం బంద్ చేయాలి అని చెప్పగా యజమాని దురుసుగు మీరు ఎవరికి చెప్తారో వాళ్లకు చెప్పండి నన్ను ఎవరు అయిన అడిగితే వారికి సమాధానం చెప్తా అని చెప్పడం జరిగిందని ఆరోపించారు. ఈ విషయంపై ఈ విషయమై సోమవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ కి దరఖాస్తు ఇచ్చి సంబంధిత అధికారులతో విచారణ జరిపించి, ఏజెన్సీపై తగిన చర్యలు తీసుకోవాలని వారు కలెక్టర్‌ను కోరారు. వినియోగదారులపై అన్యాయంగా వసూలు చేస్తున్న అదనపు ఛార్జీలను వెంటనే నిలిపివేసి, గ్యాస్ సరఫరా ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



హైద్రాబాద్ లో జరిగిన రాష్ట్ర సెట్విక్ సంస్థ చైర్మన్ గిరిధ్రరెడ్డి కుమారుడి నిశ్చితార్థం వేడుకలో పాల్గొని కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన జుక్కల్ ఎంఎల్ఏ తోట లక్ష్మీ కాంతారావు.

## అంతారం గ్రామంలో స్వచ్ఛత కార్యక్రమం



**చేవెళ్ళ, రాజముద్ర న్యూస్:**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సోమవారం చేవెళ్ల మండలంలోని అంతారం గ్రామంలో సర్పంచ్ జుట్టు రామస్వామి, ఉప సర్పంచ్ కావలి వెంకటేష్ బాబు ఆధ్వర్యంలో పల్లె ప్రకృతి వనం పరిసరాల్లో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించి, చెత్తను తొలగించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సూచించారు. అనంతరం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పంచాయతీ కార్యదర్శి నామ శ్రీకాంత్, జీహెచ్ఎం రామారావుతో కలిసి విద్యార్థులకు తడి-పొడి చెత్త వేరు చేయడం, ఈ-వేస్ట్ నిర్వహణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు ప్రవీణ్ గౌడ్, జె సుధాకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## భవిత కేంద్రంలో వైద్య శిబిరం



**పిట్లం, రాజముద్ర న్యూస్,:**

పిట్లం మండల కేంద్రంలో ని భవిత సెంటర్లో సోమవారం విద్యార్థులకు ఫిజియోథెరపీ శిబిరం నిర్వహించినట్లు డాక్టర్ సారిక తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంఇఓ దేవిసింగ్ మాట్లాడుతూ విద్యార్థులకు ఇంటివద్ద కూడా వ్యాయామం చెప్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు

## ప్రజల భాగస్వామ్యం, అధికారుల సమష్టి కృషితో సాధ్యం

**నిర్మల్, రాజముద్ర న్యూస్ :** నీతి అయోగ్ లో పెంబి మండల అభివృద్ధి ప్రజల భాగస్వామ్యం, అధికారుల కృషితోనే సాధ్యమైందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పేర్కొన్నారు. సోమవారం విశాఖపట్నం లో జరిగిన నీతి అయోగ్ బెస్ట్ ప్రాక్టీసెస్ సెమినార్ లో జిల్లా కలెక్టర్ అభిలాష పాల్గొన్నారు. ఇందులో భాగంగా నీతి అయోగ్ ఆస్పిరేషన్ బ్లాకు కింద పెంబి మండలంలో చేపట్టిన ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలను కలెక్టర్ వివరించారు. విద్య, వైద్యం, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, తదితర మౌలిక సదుపాయాల కల్పనలో చేసిన కృషి, తద్వారా సాధించిన ప్రగతి వివరాలు ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పెంబి అభివృద్ధిలో ఎదురైన సవాళ్లు, చేపట్టి చర్యలు సెమినార్ లో వెల్లడించారు. పెంబి బ్లాక్ అభివృద్ధిలో పాలుపంచుకున్న అధికారులకు, ప్రజలకు మరొకసారి కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## విద్యార్థులు మత్తు పదార్థాలకి దూరంగా ఉండాలి



**ఖమ్మం, రాజముద్ర న్యూస్**

విద్యార్థులు,యువత గంజాయి,నార్కోటిక్ డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలని నేలకొండపల్లి ఎస్సై పి. సంతోష్ అన్నారు.మండలంలోని ఆరేగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం సైబర్ నేరాలు,మాదక ద్రవ్యాల నిర్మూలన,లైంగిక వేధింపుల నివారణ,ఆదర్శ విలువలు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు నిర్దిష్టమైన లక్ష్యంతో ప్రణాళిక బద్ధంగా చదివి ఉన్నత స్థానాలను అధిరోహించాలని తెలిపారు. సోషల్ మీడియా,సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని,అపరిచితుల నుంచి ఎస్ఎంఎస్,ఈ మెయిల్,వాట్సప్‌ల ద్వారా వచ్చే బ్లూ కలర్ లింక్స్‌ను క్లిక్ చేస్తే,మీ మొబైల్‌లోని డేటా మొత్తం సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి పోతుందని హెచ్చరించారు.పదో తరగతి పరీక్షలు రాయబోయే విద్యార్థులు భయం,ఒత్తిడి లేకుండా శ్రద్ధగా చదివి పరీక్షలు బాగా రాయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బాలిన చలపతిరావు,పాఠశాల ఉపాధ్యాయులు,సీఆర్పీలు, విద్యార్థులు పాల్గొన్నారు

## గర్భాశయ క్యాన్సర్ నివారణకు హెచ్పీవీ టీకాపై అవగాహన



**ఖమ్మం, రాజముద్ర న్యూస్:**

మహిళల్లో పెరుగుతున్న గర్భాశయ సంబంధిత వ్యాధులను నివారించేందుకు హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్పీవీ) టీకా ఎంతో ఉపయోగకరమని వైద్యులు తెలిపారు. తిరుమలాయపాలెం మండలం ప్రభుత్వ వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో హెచ్పీవీ టీకాపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి ప్రధాన వైద్యాధికారిణి డాక్టర్ కృప ఉషశ్రీ మాట్లాడుతూ గర్భాశయ ద్వార క్యాన్సర్ నివారణలో హెచ్పీవీ టీకా కీలకమని తెలిపారు. గర్భాశయ క్యాన్సర్‌కు ప్రధాన కారణమైన హ్యూమన్ పాపిలోమా వైరస్ నుంచి రక్షణ పొందేందుకు ఈ టీకా తీసుకోవడం అవసరమన్నారు. 9 నుంచి 14 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలికలకు ఈ టీకా ఇవ్వడం ఉత్తమమని, అవసరమైతే పెద్దవయస్సు మహిళలు కూడా వైద్యుల సలహా మేరకు తీసుకోవచ్చని చెప్పారు.మండల ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ మాట్లాడుతూ మహిళలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా హెచ్పీవీ టీకాపై అవగాహన పెంపొందించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్, ఎంఈఓ శ్రీనివాస్, వైద్య విధాన పరిషత్ సూపరింటెంట్ డాక్టర్ కృపా ఉషశ్రీ, బొలికొండ శ్రీనివాసరావు, డాక్టర్ అవినాష్, డాక్టర్ బి వసుంధర, ఆర్ఎంఓ డాక్టర్ వైదేహి, డాక్టర్ రాజకుమార్, సీడీపీఓ కవిత, గ్రామ ఉపసర్పంచ్ శ్రీనివాస్, మందడి ఇజ్రాయిల్, వేల్పుల కుమారి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి పోష్టికాహారంతో చిన్నారులకు బలం



**ఖమ్మం, రాజముద్ర న్యూస్:**

అంగన్వాడి కేంద్రంలో అందించే పోష్టికాహారంతో చిన్నారులకి బలం చేకూరుతుందని కూసుమంచి మండలంలోని గట్టుసింగారం సర్పంచ్ మేడేపల్లి విజయ అన్నారు.స్థానిక ఒకటో అంగన్వాడి కేంద్రంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అంగన్వాడి కేంద్రాన్ని సిబ్బందితో శుభ్రం చేయించారు.పంచాయితీ పాలకవర్గంతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలను బలోపేతం చేస్తూ అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తుందని గర్భిణులకు,బాలింతలకు,చిన్నారులకి పోషకాహారం అందిస్తుందని తెలిపారు.అదే విధంగా రెండున్నర సంవత్సరాల వయస్సు నిండిన పిల్లలను తప్పకుండా అంగన్వాడి కేంద్రంలో చేర్పించాలని సూచించారు. అనంతరం ఆరుగురు చిన్నారులకి సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శీలం జానయ్య,పంచాయితీ కార్యదర్శి సాలె ఉపేందర్,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సోమయ్య,ఉపేందర్,ఐసిడిఎస్ సూపర్ వైజర్ సువర్చల,అంగన్వాడీ టీచర్లు నీరజ,రమణ,ఆశ కార్యకర్త బొజ్జ వెంకటరమణ,తల్లులు,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు

## ఉప్పల్ వాయిలో మహిళా దినోత్సవం

**రామారెడ్డి రాజముద్ర న్యూస్ :**

రామారెడ్డి మండలం ఉప్పల్ వై గ్రామంలో సోమవారం రోజున ఉప్పల్వాయి గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, పాలకవర్గ సభ్యులు, అంగన్వాడి టీచర్లకు, ఆశ వర్కర్లకు, మిడ్ డే మిల్స్ వర్కర్లకు, ఐకెపి సిబ్బందికి, కాలువతో సత్కరించారు, మహిళలు అన్ని రంగాలలో ఎదగాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



